# బిచ్చం



"ముష్టెయ్యకపోయినా పెద్ద ఉపన్యాసం మాత్రం ఇచ్చి వాడు" గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు వాడు.

ఇలా వచ్చిన వాళ్ళందరినీ ఏదో సాధిస్తూ పంపెయ్యడం గమనించాడు నానిగాడు. వచ్చినవాళ్ళలో చేతులూ, కాళ్ళూ లేని వాళ్ళు, బక్కచిక్కినవాళ్ళూ వున్నారు. అయినా ఏవో సాకులు చెప్పి ముష్టెయ్యకుండా పంపేయడం వాడికెందుకో నచ్చలేదు. కొందర్ని చూడగానే వాడి హృదయం కరిగిపోయి తాను దాచుకున్న డబ్బుల్లోంచి ఐదు పైసలు వేస్తానన్నాడు

"తప్పమ్మా! అలావేస్తే బిచ్చగాళ్ళను ప్రోత్సహించినట్లవుతుంది. దీనివల్ల సోమరిపోతులు ఎక్కువైపోతారు" అంటూ మందలించాడు.

పాఠం ప్రారంభించి ఏడు నిమిషాలయిందో లేదో "డమక్ డమక్ మంటూ డప్పుల చప్పుళ్ళు వినిపించాయి.

"ఆదివారం శెలవుకాదుగాని, ఈ ముష్టివాళ్ళకు సమాధానం చెప్పలేక చస్తున్నాను...." అంటూ అసహనంగా తలెత్తాడు విశ్వనాధం.

"నూకాలమ్మ జోగండి...." దాదాపు ఆజ్ఞాపించినట్లు అడిగిందొక కంఠం.

కంగారుగా కుర్చీలోంచి లేచి లుంగీ సర్దుకుంటూ "ఒరే నానిగా ఇంట్లోకెళ్ళి పావుశేరు బియ్యం, అర్ధ రూపాయి తెచ్చి వెయ్యమ్మా" అంటూ భక్తిగా లెంపలేసుకొని, కుంకం బొట్టు పెట్టుకున్నాడు విశ్వనాధం.

అంతవరకూ బిచ్చం వెయడం అపరాధంగా చెప్పిన తండ్రి దుక్కలావున్న వీడెవడో బిచ్చం అడగ్గానె ఏమీ అనకుండా ఎందుకు వెయ్యమంటున్నాడో బోధపడక, అడిగితే వీపు చిట్లుతుందని తెలుసు కనుక జారిపోతున్ననిక్కరు మీదకు లాక్కుంటూ బిచ్చం....కాదు,కాదు.... జోగి తేడానికి గదిలోకెళ్ళాడు నానిగాడు

— సునర్ల సర్వేశ్వరశాస్త్రి

# కప్పల తక్కెడ



భోజరాజింకా నిద్ర లేవనేలేదు చంద్రప్ప పరుగున వచ్చాడు.

భోజరాజు భార్య కనకాలు ఆశ్చర్యపోయింది. ఎందుకంటే నిన్నటివరకూ చంద్రప్ప, భోజరాజూ బద్ధ విరోధులు. మరింత ప్రొద్దున చంద్రప్ప ఎందుకు వచ్చాడో అర్థంకాక సతమతమవుతుంది కనకాలు. ఇంతలో చంద్రప్పే మాటలు ప్రారంభించాడు.

"ఇంకా బావ లేవలేదా?"

"లేవలేదండీ "

"సర్లే, హాల్లో కూర్చుంటాను. లేవగానే చెప్పు."

"అలాగే "

* * *

చంద్రప్ప, భోజరాజూ స్వయాన బావ మరుదులు. కాని గత ఎన్నికల్లో చంద్రప్ప, భోజరాజు, చంచల్రావుకి తమ మద్దత్తు నిచ్చి గెలిపించారు. కానీ ఒక రోజు మాత్రం చంచల్రావు మద్దతుదారుల సలహాలేకుండా పార్టీ నుంచి దూకేసి మరో పార్టీలో చేరిపోయాడు. అప్పుడే వచ్చిపడింది చిక్కు. చంద్రప్పకి చంచల్రావు పార్టీ మార్పు నచ్చలేదు. భోజరాజు మాత్రం చంచల్రావు కొమ్మే కాసేడు. దాంతో బావమరుదులు బద్ధ విరోధులైనారు. చంద్రప్ప మాత్రం ఒంటరివాడెలా అవుతాడు? చంచల్రావు ప్రత్యర్థి అయిన సత్యవంతుని పార్టీలో చేరిపోయాడు. అయితే బావమరుదులిద్దరూ ప్రజాసేవ చేస్తూ రెండు పక్కా బిల్డింగులు కట్టించుకున్నారు. చెరొక తొమ్మిదేసెకరాల భూమిని సంపాదించుకున్నారు. పైగా ప్రజాసేవకులన్న పేరు ఉండనే వుంది. ఇంతలో భోజరాజు నిద్రలేచి బయటకొచ్చాడు.

"ఏం బావా! చాలాకాలానికి మళ్ళీ...."

"అదే బావా నీతో చిన్న పనిపడింది."

"ఏంటో?"

"ఏముంది? నీకు తెలియనిదికాదు. ఒకప్పుడు మనిద్దరం ఒకటే పార్టీలో ఉండి ప్రజాసేవ చేశాం. చంచల్రావు పార్టీ ఫిరాయింపు మనల్ని దూరం చేసింది. మళ్ళీ అదేపార్టీ ఫిరాయింపు అంటే చెంచల్రావూ, సత్యవంతుడు కలసిపోవడంతో మనం మాత్రం తాడూ బొంగరంలేని స్థితి కొచ్చాం. అందుకని